# "పెళ్ళి కళ"

—దేవరాజు మహారాజు

ఇంటి ముందు రంగు రంగుల రంగ వల్లికల కళకళలు... పచ్చటి తోరణాలు గాలికి కదిలిన చప్పుడు... తెల్లటి గోడలహంగులు... రంగు రంగుల కాగితాల అలంకరణలు... చిత్ర విచిత్రపటముల సొగసులు... మంగళ వాయిద్యాల మాధుర్యాలు...

వంటింట్లో బోళ్ళ చప్పుడు... గంటలధ్వని... పొయ్యిమీది కుత కుతలు... వంటవాళ్ళ అరుపులు. అమ్మలక్కల గుసగుసలు... పెద్దల ముచ్చట్లు...పిల్లల నవ్వడాలు... చిన్నారుల కేరితలు.

'పెళ్ళికొడుకును త్వరగా తయారు చెయ్యండి' ఎవరో పెద్ద మనిషి సలహా...ఢం ఢం కేకియాం కియాం-డప్పుల మ్రోత, గువ్వలు పగిలేలా!

'వాడేడి తోడి పెళ్ళికొడుకుకి ఇటు పట్టుకురండి! - తుత్తురుతూ తుత్తురుతూ తత్‌రురుతూ-సన్నగా సన్నాయి చప్పుడు.

'ఒద్దమ్మా ఏడవకూడదు. నీకు బిస్కెటిస్తాగా!' తల్లి బిడ్డను ఓదార్పు—

'అమ్మా! ఓయమ్మా ఆఆఁ... అఁ...ఉహుఁ. హుఁ...ఆకలేఎ ఎఎఎ—' బిడ్డ తల్లిని బ్రతిమాల్పు—

'ఒరేయ్ పెద్దోడా? ఎక్కడా? కొంచెం దీన్నాడించు'— మరో అవిడ ఆర్డర్ —

ఆకాశవాణి...సంగీత శిక్షణ... ణణ్ణాణ అఁ...ణణ-అఁ...రుఖ్ జా ...ఎహవా-మరో ట్రాన్సిస్టర్ నుండి లతామంగేష్కర్ తీయని కంఠం...

'అయ్యో! నాకు ధోవతి కట్టుకోరాదే!'- తోడి పెళ్ళాకవస్తె చెప్పరానిది...

'ఈ బంతికి మొదలు వడ్డన ప్రారంభిలచండి...'

'ఒరేయ్ కూరగిన్నందుకోరా'

'కొంచెం మంచినీళ్లు పోస్తారా'

ఏంటమ్మ అలా నిలబడ్డావ్, వొళ్ళేం అరిగిపోదు. అదిటందుకో ...ఇంకా ఏమిటేమిటో అరుపులు ...కేకలు ..

'అన్నాలందరూ తిన్నట్టేనా?' తరువాత దొరకదు!

'కడుపునిండా తినండి—'

కొత్తనుట్టాలేరిక్కడ, సిగ్గుపడే అవసరం మాత్రం అనవసరం'— హెచ్చరింపులు

'అరేయ్ వాళ్ళందరికి తాంబూళమందివ్వు'

'బే ఎఎఎవ్... ఒక్క యాలక్కాయ ఇలా అందుకోనాయనా'

'ఉష్ ఏం వుడకపోత...అబ్బా ...హాఁ...'

బళ్ళు వచ్చి ఆగాయి. ఎవరి సామాన్లు వాళ్ళు సర్దేసుకోండి— అబ్బబ్బా ఎంతని సర్దేరు?-ఒకవైపు చీకటవుతుంటే, ఇంటి పెద్ద అదిరింపు. సామాన్లు, పిల్లలు, భద్రం హెచ్చరింపులు.

వూరేగింపు—పల్లకి అద్దాల తళతళలు-ఎద్దుల మువ్వల గల గలలు అందరి హృదయాల్లో కిలకిలు వూరివళ్ళ పకపకలు...పల్లకీలో పెళ్ళిపిల్లగాని వళ్ళు జలజలలు-బ్యాండు మేళం ధమధమలు, సుగంధద్రవ్యాల ఘుమ ఘుమలు:

దర్గా-రీవి--చౌరస్తావద్ద పల్లకీ ఆగినపుడు వెనక బళ్ళు కీ—చు మంటూ ఆగుతున్న చప్పుడు. పల్లకీ మోసే వాళ్ళ అరుపులు- సాధింపులు-పెద్దల ఓదార్పులు.

బళ్ళు పరిగెత్తించడం- కాంపిటేషన్. ముందువెళ్ళిన వాళ్ళ గర్వపు నవ్వు! విర్రవీగడాలు!!-- వెనక చేరిన వాళ్ళ ఖిన్న వదనాలు మూతి విరుపులు.

ఎదుర్కోళ్ళు-పన్నీరు అత్తర్ల వాసనా, తెల్లబట్టల వెలుగులు... పీతాంబరాల జిలుగులు గాజుల గలగలలు గడియారాల టికటికలు, కుంకుమ గుప్పుకోవడం— పసుపు పూసుకోవడ ... లగ్నం!!!

'హంబ్బ! అద్ వొచ్చేస్తుంది (ఆవలిస్తూ) హోల్ ...ఇదిగో కొంచెం కట్నాలప్పుడు తీపిం' — మరొకడితో ఒకడి పార్ధన.

'ఆఁ...అఁ. అలాకాదు. ఇదే తల్లి చీర. అదేమో పిల్లచీర... ఇప్పుడేకాదు. కొంచెమాగ' ఏమిటేమిటో...పెద్దలు ముచ్చట్లు.

ఉఃఫ్-చుట్ట, సిగరెట్, బీడిల... పొగలు— పెట్రోమాక్స్ సెగలు-పెళ్ళిపిల్ల సిగ్గులు-పిలగాని వగలు-మెడల్లో నగలు (ఆడవారి) పెళ్ళి పిల్ల తల్లి దిగులు (బిడ్డ దూర మౌతుందని)

మూడు ముళ్ళు పడడం, బియ్యం గుప్పుకోవడం, అగ్ని చుట్టు ఏడడుగులు నడవడం, అసలు కథ ఆఖరవడం-

ఇదేం ఖర్మరా దేముడా!— ధోతితో కుస్తి పడుతున్న తోడ పెళ్ళి కొడుకు-స్టేజీ మీద బాగా నటించి, వన్స్‌వన్ల తోడిపెళ్ళి కొడుకు-స్టేజీ మీద బాగా నటించి, వన్స్‌మోర్ అనిపించుకుని, సంతో షంతో స్టేజీమీదినుండి మేకప్ రూంలో కురికే నటుడికుండేంత వుత్సాహం ప్రవేశించింది. తోడి పెళ్ళి కొడుకులో—ఈ నాటకంలో తన పని అయిపోయిందని ఏదో పెద్ద పర్వతాన్ని భుజాలమీంచి దించుతున్నన్నట్లు, ధోవతి కాస్తా వూడదీసి, లాగు తొడుక్కున్నా డు అసిస్టెంట్ మ్యారేజ్‌సన్—

కడుపుల్లో,... కళ పెళలు — పందిరిక్రింద.— మసాలా ఘుమ ఘుమలు... పెరట్లో... ఎంగిలి విస్తర్లతో కుక్కకుస్తి.

అక్కయ్యలు ఏడిపించడం, వదినెల దెప్పుకోళ్ళు. పిల్లల చలాకీ మాటలు, ఎడవాలో, నవ్వాలో తెలీక '?' మార్కులా తయారైన పెళ్ళి కొడుకు ముఖం.

# NOTICE

## PROCLAMATION OF SALE

Before the Commissioner
Sri V. L. Narasaiah
Advocate.

I. A. No. 686 of 1970
in
O. S. No. 65 of 67
on the file of 2nd Addl. Jude, City Civil Court Hyderabad.

Between :

Mohd. Omer and others
*...Petitioners/Plaintiffs*

And

Mohd. Siddiqui and others. ...Respondents/ Defendants

The following properties will be auctioned by the commissioner on 2-6-1972 at 11 A. M. in the City Civil Court Premises, Diwan Devdi, Hyderabad-2 The successful bidder shall have to deposit the whole amout and take delivery of property. The intending bidders may inspect the properties in the Civil Court premises Divan Devdi on any working day during office hours with the permission of the Nazir of the City Civil Civil Court or the undesigned.

Schedule of properties

Tools, Hatoda, Screw Driver, Bat, Pldair, Cheni, Iron Dogli, Mangan, Generator, Gauge Bathi with meter, Bathi Gun, Pipe, Wooden Almirahs, Tin Box, Katora, one wrist watch, steel chairs, chiling fan, Qaleem, Takia, Grama phone, Thormas Flask, Wall Clock; Radio, Wooden box with glasses; one wooden table; Gengal; coffen cloth; Carpet. writing *table; dressing table with* glass; singer machine without patta and bobble, mosquitto net and Table lamp.

V. L. Narasaiah

Advocate-Commissioner

---

# ప్రకటన

కాకినాడ ప్రి॥ మునసబు కోర్టులో

O. S. No 2363 of 1970

కాకినాడ ము నిసిపాల్టి వారు

...వాది

యాదుల లోవరాజు కాకినాడ

2వ ప్రతివాది

వాదిగార్కి ప్రతివాది 1961-62 to 1968—69 వర్కు యివ్వ వలసిన పన్నులను వేలము నిమిత్తం యీ దావా చేయడమయినది అందును గురించి ప్రతివాదిక్కి ఏమైనా ఆక్షేపణలువున్నచో పై కోర్టువారిఎదుట ది. 12—7—72 ని హాజరయి తెలియపర్చుకోవలెను. లేనియెడల పరోక్షమందు విచారింపబడును.

ఎమ్. సుబ్బారావు

వాది అడ్వొకేటు